క్లుప్తంగా

89 మందికి వైద్య సేవలు



చంద్రయ్యపేటలో రోగికి ఇంటివద్ద వైద్యం చేస్తున్న వైద్యాధికారి నిర్మల

కె.కోటపాడు : మండలంలోని చంద్రయ్యపేటలో శుక్రవారం చౌడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారి నిర్మల ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించి, 89 మందికి వైద్యసేవలందించారు. ఆరుగురు రోగుల ఇళ్లకు వెళ్లి చికిత్స చేశారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన కాపు నేస్తం దరఖాస్తులు



మాట్లాడుతున్న ఎంపీడీవో హనుమంతరావు

నాతవరం: ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న వారందరికీ వైఎస్సార్ కాపు నేస్తం మంజూరు చేస్తారని ఎంపీడీవో హనుమంతరావు తెలిపారు. కాపునేస్తం కోసం ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను ఆయన శుక్రవారం పరిశీలించి, సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వైఎస్సార్ కాపు నేస్తం పథకానికి దరఖాస్తులు పెరిగాయన్నారు. గతఏడాది 400వస్తే ఈఏడాది 650 పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తులను పరిశీలించి, ఆర్థిక సాయం మంజూరుకు పంపిస్తామన్నారు. కలెక్టరుఆదేశాల ప్రకారం దరఖాస్తుతో సర్టిఫికెట్లు జతచేస్తేనే మంజూరు చేస్తామని లేకుంటే తిరస్కరిస్తామని చెప్పారు

పాండవుల చెరువు అభివృద్ధికి చర్యలు



వద్దాదిలో మొక్కలు నాటుతున్న జెడ్పీటీసీ రాంబాబు

బుచ్చెయ్యపేట: మండలంలోని వద్దాదిలో పాండవుల చెరువు అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్టు జెడ్పీటీసీ దొండా రాంబాబు తెలిపారు. అమృత సరోవర్ పథకం కింద ఎంపికైన పాండవుల చెరువు చుట్టూ 600 కొబ్బరి మొక్కలను శుక్రవారం నాయకులు,అధికార్లు నాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాంబాబు మాట్లాడతూ చెరువు చుట్టూ పార్కును అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఉపాధిహామీ పథకం జిల్లా అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ బి శ్రీనివాసరావు,వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి,సర్పంచ్ కోరుకొండ కామలక్ష్మి సూరి అప్పారావు,ఎంపీటీసీలు కోరుకొండ లీలావతి రమణ,ఇంటి అప్పారావు, ఏపీవో మురళి తదితర్లు పాల్గొన్నారు.

జోరుగా దమ్ములు



నాట్లు వేసేందుకు దమ్ము పట్టిన పొలం

గొలుగొండ: వరి నాట్లు వేసేందుకు రైతులు దమ్ములు పట్టే పనుల్లో నిమగ్నమయ్యారు. మండలంలో దారగెడ్డ దిగువున సుమారు నాలుగువేల ఎకరాల్లో నాట్లు వేసేందుకు ఇప్పటికే నారుమడులు సిద్ధం చేశారు. మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా దారకొండ దిగువున గెడ్డలు ప్రవహించడంతో సాగునీరు పుష్కలంగా ఉంది. పది రోజుల్లో ఈ ప్రాంతంలో నాట్లు పూర్తి అయ్యే అవకాశం ఉందని రైతులు తెలిపారు.

వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

మునగపాక: మండలంలోని ఖాళీగా ఉన్న 11 వలంటీర్ పోస్టులకు శుక్రవారం ఇంటర్వ్యూలు జరిగాయి. మండల పరిషత్ హాల్లో ఎంపీడీవో మన్మధరావు, తహసీల్దార్ ప్రకాశరావులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 11 వలంటీర్ పోస్టులకు 27 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపికైన వారికి ఈ నెల 31న నియామక ఉత్తర్వులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ ఈశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికే జగనన్న సురక్ష



ఖండిపల్లిలో ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



పెదపూడిలో సర్టిఫికెట్ అందజేస్తున్న విప్ ధర్మశ్రీ



పి.భీమవరంలో సర్టిపికెట్ అందజేస్తున్న డీపీవో శిరీషారాణి

• ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. ఖండిపల్లి, జన్నవరం సచివాలయాల్లో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఖండిపల్లిలో 577 మందికి, జన్నవరంలో 512 మందికి వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలనే ఆశయంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత ప్రభుత్వాలేవీ ఇటువంటి ఆలోచనలు చేయలేదని తెలిపారు. గతంలో ఎటువంటి సర్టిఫికెట్లు కావాలన్నా కార్యాలయాల చుట్టూ తిరిగి ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు నేరుగా ప్రభుత్వమే జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, తహసీల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో చైతన్య, మండలపరిషత్ సూపరింటెండెంట్ అమ్మాజీ, సర్పంచ్‌లు శానాపతి రాజశేఖర్, సన్యాసిరావు, పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జులు శానాపతి సత్యారావు, మూడెడ్ల శంకరరావు, వైస్ ఎంపీపీ బైన కుమారిఈశ్వరరావు, ఏసీఎస్ కన్వీనర్ పతివాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో పేదలకు మేలు

బుచ్చెయ్యపేట: జగనన్న సురక్ష కార్యక్రమం వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు.పెదపూడిలో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గతంలో విద్యార్థులు కుల,ఆదాయ,నివాస తదితర ధ్రువీకరణ పత్రాల కోసం నెలల తరబడి కార్యాలయాలు చుట్టూ తిరిగేవారన్నారు. ఇప్పుడా అవస్థలు తప్పాయని చెప్పారు. పెదపూడిలో 941 మందికి విప్ ధర్మశ్రీ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. పి. భీమవరంలో జరిగిన జగనన్న సురక్ష గ్రామ సభలో జిల్లా పంచాయతీ అధికారి శిరీషారాణి 742 మందికి పలు రకాల సర్టిఫికెట్లను అందజేశారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు,ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి,సర్పంచ్‌లు పినపోలు రామునాయుడు,గోకివాడ వరకృష్ణ,గోపిశెట్టి శ్రీను,ఎంపీటీసీ గోకివాడ రాము,తహసీల్దార్ వెంకటేశ్వరరావు,ఎంపీడీవో సువర్ణరాజు,పంచాయతీ సెక్రటరీలు కృష్ణవేణి,సరోజిని తదితరులు పాల్గొన్నారు.

తురువోలులో..

చీడికాడ: అర్హత ఉండి ఏ ఒక్క కుటుంబం చిన్న చిన్న సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు కోల్పోకూడదన్న లక్ష్యంతోనే జగనన్న సురక్ష నిర్వహిస్తున్నట్టు మండల ప్రత్యేకాధికారి డి.మహేష్ తెలిపారు. మండలంలోని తురువోలులో అధికారులు నిర్వహించిన ప్రత్యేక జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం పలువురికి 1,127 ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.వి.రాణి,ఎంపీపీ కురచా జయమ్మ,సర్పంచ్ మాట్లా అప్పారావు,ఎంపీడీవో జయప్రకాష్,మండల సచివాలయాల కన్వీనర్ ఈర్లె చైతన్య, నేతలు లాలం జానకీరాం,శివకుమార్,పోతల అచ్చిబాబు,బలిజి దేముళ్లు,చొక్కాకుల వెంకునాయుడు తదితరులు పాల్గొన్నారు.



తురువోలులో లబ్ధిదారుడికి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న అధికారులు

ప్రజల ముంగిటకే సంక్షేమ పాలన

• ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



సంక్షేమ పథకాల అమలు గురించి ఆరా తీస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: ప్రజల ముంగిటకే సంక్షేమ పాలనను తీసుకొచ్చిన ఘనత సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా సీఎం పనిచేస్తున్నారని చెప్పారు. మున్సిపాలిటీ 23వ వార్డులో శుక్రవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వార్డు నాయకులు, ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. వార్డులోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు గురించి వివరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ నేరుగా ఇంటివద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నట్టు చెప్పారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్‌చైర్మన్ తమరాన అప్పలనాయుడు, వార్డు ఇన్‌చార్జి కణితి అన్నపూర్ణ, వార్డు నాయకులు కణితి వాసు, వైఎస్సార్‌సీపీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, మహిళా అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, దుర్గామల్లేశ్వరి దేవి ఆలయం చైర్మన్ చెరుకూరి సత్యనారాయణ, కోఆప్షన్ సభ్యులు షేక్ రోజా, ఎండీ.బాషా, లగుడు స్వామి, యలమంచిలి నాని, ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ఉన్నీషాబేగం, పార్టీ నాయకులు కర్రి రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఓటర్ల సర్వే

మాకవరపాలెం: ఓటర్ల సర్వేను పక్కాగా నిర్వహించాలని ఆర్డీవో జయరాం ఆదేశించారు. మండలంలోని తామరంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా సర్వే చేయాలన్నారు.సర్వే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రసాద్ ఉన్నారు.

ఓటర్ల సర్వేలో వలంటీర్లు పాల్గొంటే చర్యలు

నాతవరం: ఓటర్ల సర్వేకు రాజకీయ నాయుకులు, వలంటీర్లను వెంట తీసుకెళ్తే పోలింగ్ బూత్ సిబ్బందిని సస్పెండ్ చేస్తామని తహసీల్దార్ ఎస్.ఎస్.వి.శ్రీనివాస్ నాయుడు హెచ్చరించారు. నాతవరం, మర్రిపాలెం గ్రామాల్లో జరుగుతున్న సర్వేను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం తన కార్యాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. తరువాత విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు కమిషనర్ ఇంటింటా సర్వేపై చాలా సీరియస్‌గా ఉన్నారు. దానికి అనుగుణంగా పోలింగ్ బూత్ సిబ్బంది ఓటర్ల జాబితా లో తప్పుఒప్పులను సరి చేయాలని చెప్పారు. మండలంలో 65 పోలింగ్ కేంద్రాల్లో చురుకుగా సర్వే జరుగుతోందన్నారు.



తహసీల్దార్ శ్రీనివాస్‌నాయుడు

కె.కోటపాడు : ఓటరు సర్వే కార్యక్రమాన్ని బూత్ లెవెల్ అధికారులు పారదర్శకంగా జరపాలని తహసీల్దార్ జె.రమేష్‌బాబు తెలిపారు. సూదివలస, దాలివలసలలో జరుగుతున్న ఇంటింటా ఓటరు సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో గోవిందరావు పాల్గొన్నారు.



సూదివలసలో ఓటరు సర్వే పత్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ రమేష్‌బాబు

బ్రహ్మాస్త్రం,నీమాస్త్రం తయారీపై రైతులకు అవగాహన



రైతులకు బ్రహ్మాస్త్రం,నీమాస్త్రంపై అవగాహన కల్పిస్తున్న గుణవతి



కొంతలంలో బ్రహ్మాస్త్రం తయారీపై అవగాహన కల్పిస్తున్న దేవి

రావికమతం: వరి పంటకు అధిక నష్టాన్ని కలిగించే పెద్ద పురుగు,గొంగళి పురుగులను నాశనం చేసి, పంట ఎదుగుదలకు, అధిక దిగుబడికి బ్రహ్మాస్త్రం ద్రావణం ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రకృతి వ్యవసాయం రిసోర్స్ పర్సన్ గుణ వతి తెలిపారు. కొత్తకోటలో రైతులకు బ్రహ్మాస్త్రం,నీమాస్త్రం తయారీపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది నిర్మల,దొరబాబు, లక్ష్మి సన్యాసినాయుడు, లావణ్య,స్వాతి రైతులు గుమ్మిడు గోవింద,కోట అప్పారావు పలువురు పాల్గొన్నారు.

కొంతలంలో..

రోలుగుంట: మండలంలోని కొంతలంలో ప్రకృతి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రైతు భరోసా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ శాఖ మాస్టర్ ట్రైనర్ దేవి శుక్రవారం బ్రహ్మాస్త్రం తయారీ, వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుజాత, సాయిలక్ష్మి, సాంబమూర్తి, రైతు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్గానిక్ బెల్లం యూనిట్ పరిశీలన



తయారు చేసిన బెల్లాన్ని పరిశీలిస్తున్న సురేష్

మాకవరపాలెం: ఆర్గానిక్ బెల్లం తయారీ యూనిట్‌ను మార్కెటింగ్‌శాఖ అధికారులు పరిశీలించారు. మండలంలోని జంగాలపల్లి గ్రామ శివారులో ప్రకృతి సేద్య విధానంలో పండించిన చెరకుతో బెల్లం తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. ఈ యూనిట్‌ను శుక్రవారం మార్కెటింగ్ ఎండీ సురేష్ పరిశీలించి, తయారు చేసే విధానాన్ని నిర్వాహకుడు వేగి శ్రీనివాసరావును అడిగితెలుసుకున్నారు. రవాణా, ఉత్పత్తి, తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ బెల్లంపై పరీక్షలు జరిపి మార్కెటింగ్‌కు సంబంధించి సర్టిఫికేషన్ ఇచ్చేందుకు పరిశీలించినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య విభాగం జిల్లా ప్రతినిధి గణేష్, స్థానిక సిబ్బంది వేణమ్మ, సత్యవేణి పాల్గొన్నారు.

పైపులైను లీకేజీతో వృథాగా తాగు నీరు



పైపులైను లీకేజీతో వృథాగా పోతున్న తాగునీరు

నాతవరం: మండలంలో మన్యపురట్ల గ్రామంలో పైపులైను లీకేజీతో తాగు నీరు వృథాగా పోతోంది. రోడ్డు మధ్యలోంచి ఏర్పాటు చేసిన పైపుల పైనుంచి భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో అవి తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. ఇలా శిథిలమైన పైపులైనుకు మరమ్మతులు చేయకపోవడంతో మూడు రోజుల నుంచి తాగునీరు వృథాగా పోతోంది. ఇప్పటికైన అధికారులు స్పందించి పైపులైనుకు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈవిషయంపై ఇన్‌చార్జి పంచాయతీ విస్తరణాధికారి చినబాబును వివరణ కోరగా శిథిలమైన పైపులైన్‌ను బాగుచేసి ప్రజలకు తాగునీరు అందించేందుకు చర్యలు చేపడతామన్నారు.

మెరుగైన సేవల్లో ఎస్‌బీఐ ముందంజ

• ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ ఫణికొండలరావు



సభ్యులను సత్కరిస్తున్న ఆర్‌ఎం ఫణికొండలరావు

దేవరాపల్లి: బ్యాంకింగ్ రంగంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో తమ బ్యాంక్ ముందంజలో ఉంటుందని స్టేట్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఐ.ఫణికొండలరావు అన్నారు. మండలంలోని ఎం. అలమండ ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్ జి.రవికిరణ్ ఆధ్వర్యంలో బ్యాంక్ అందిస్తున్న సేవలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు మెగా సంధ్యా సివిర్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. రీజియన్ పరిధిలో 15 కోట్ల రుణం నమూనా చెక్కును రుణగ్రహీతలకు అందజేశారు. అనంతరం ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్లు జె.హరిశ్చంద్రుడు, ఎం. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఇతర బ్యాంక్‌ల కంటే అతి తక్కువ వడ్డీపై రుణాలు అందిస్తున్నట్టు చెప్పారు. స్థానిక బ్రాంచి మేనేజరు రవి కిరణ్ మాట్లాడుతూ తమ బ్యాంక్ ద్వారా ఇప్పటి వరకు రూ. 53 కోట్లను రుణాలుగా అందజేశామని, దీని ద్వారా 4వేల కుటుంబాలకు ఆర్థిక ఆసరా కల్పించామని చెప్పారు. నిర్దేశించిన గడువులోగా క్రమం తప్పకుండా బకాయిలు చెల్లించిన డ్వాక్రా సంఘాల సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ మేనేజర్ నరేష్, వెలుగు ఏపీఎం ఎస్. ప్రభాకర్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

వరి నారుమడులను పరిశీలించిన శాస్త్రవేత్తలు



నారుమడులను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

రోలుగుంట: కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు జిల్లాలోని పలు గ్రామాల్లో వరి నారుమడులను గురు, శుక్రవారాలు సందర్శించారు. రోలుగుంట మండలంలోని పలు గ్రామాల్లో పొడ తెగులున్నట్టు శాస్త్రవేత్తలు ఎస్.సత్తిబాబు, ఎ.సౌజన్య,కె.శంకరరావు, పి.విజేత గుర్తించారు. వరి నారుమడుల్లో ఇనుము ధాతు నివారణకు పెర్రస్ సల్ఫేటు(అన్నబేది) 20 గ్రాములు ,రెండు గ్రాముల నిమ్మఉప్పు లీటరు నీటిలో కలిపి పిచికారి చేసి నారుమడులను సంరక్షించుకోవాలని రైతులకు సూచించారు. పొడ తెగులు నివారణకు చర్యలు చేపట్టాలని తెలిపారు.

ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి



పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న సర్పంచ్ చెల్లా రత్నం

మాకవరపాలెం: ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్టు తామరం సర్పంచ్ గొంతిన చెల్లారత్నం తెలిపారు. తామరం సచివాలయంలో శుక్రవారం పంచాయతీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సభ్యులు చర్చించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మండలంలోనే మొదటిగా సచివాలయం, రైతుభరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను పూర్తి చేశామన్నారు. క్లినిక్‌ను త్వరలో ప్రారంభించనున్నట్టు చెప్పారు. సచివాలయ, రైతు భరోసా కేంద్రాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని చెప్పారు. ప్రజలంతా వీటి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రుత్తల లక్ష్మి, తూర్పుకాపు సంఘ మండల అధ్యక్షుడు గొంతిన హరిబాబు, కార్యదర్శి బాలదొర పాల్గొన్నారు.

పెన్షనర్ల సంక్షేమానికి కృషి

• జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌రావు



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు ప్రసాదరావు

నర్సీపట్నం:ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం కృషి చేస్తోందని సంఘం జిల్లా అధ్యక్షుడు డి.డి.ప్రసాద్‌రావు తెలిపారు. ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెన్షనర్లకు సంబంధించిన పీఆర్సీ, డీఏ బకాయిలను చెల్లించేలా రాష్ట్ర నాయకుల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నామన్నారు. సంఘం బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. ఎస్‌బీఐ మేనేజర్ జయరాం మాట్లాడుతూ 74 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన పెన్షనర్లకు రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. పెన్షన్‌దారులకు ఇబ్బంది కలగకుండా బ్యాంకు సేవలు అందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఏటీవో నాగేశ్వరరావు, నర్సీపట్నం డివిజన్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గజ్జలమ్మ, బి.వి.ఎస్.రాజు, గౌరవ అధ్యక్షులు కె.రామస్వామి, ట్రెజరర్ సూర్యనారాయణ, పెన్షనర్స్ పాల్గొన్నారు.

నాగులాపల్లి గ్రామాభివృద్ధికి సహకారం



నాగులాపల్లి ఎంపీటీసీ కాశీసురేష్‌ను సత్కరిస్తున్న స్థానికులు

మునగపాక: నాగులాపల్లి గ్రామాభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తానని ఎంపీటీసీ సభ్యుడు మళ్ల కాశీ సురేష్ అన్నారు. నాగులాపల్లిలోని పాటిమీద కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన కోటా నుంచి రూ.2.50 లక్షలు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు శుక్రవారం పాటిమీద ప్రజలు కాశీ సురేష్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు గ్రామస్తులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, నాగులాపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు మళ్ల సుధాకర్‌నాయుడు, బొడ్డేడ బుజ్జి, పెంటకోట జ్యోతి, మోహన్, ఉప సర్పంచ్ దానకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకూ మేలు చేస్తున్న సీఎం జగన్



వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌ను సత్కరిస్తున్న నాయీ బ్రాహ్మణ సంఘ సభ్యులు

మునగపాక: నాయీ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ హామీ ఇచ్చారు. శుక్రవారం మండలంలోని నాయీ బ్రాహ్మణ సంఘ సభ్యులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రసాద్‌కు వినతి పత్రం అందించి, ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నారన్నారు. నాయీ బ్రాహ్మణులకు పెద్దపీట వేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సంఘ మండల అధ్యక్షుడు కొడమంచిలి దక్షిణేశ్వరరావు, కార్యదర్శి జొన్నాడ సతీష్, కోశాధికారి కాదులూరి శంకర్, సభ్యులు అప్పారావు, సోమునాయుడు, అచ్యుతరావు, సంజీవ్, ప్రసాద్, శివ, శ్రీను, రమణ, భాను, మాజీ వైస్ ఎంపీపీ దొడ్డి వరహా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే పరిశుభ్ర వాతావరణం



మొక్కలను పంపిణీ చేస్తున్న శరగడం జయలక్ష్మి

అనకాపల్లిటౌన్: భావితరాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత మన అందరిపై ఉందని నోబుల్ చారిటీస్ అధ్యక్షురాలు శరగడం జయలక్ష్మి అన్నారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గవరపాలెం చారిటీస్ ఆవరణలో శుక్రవారం ఉచితంగా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భగవంతుడు మనకు స్వచ్ఛమైన నేల, నీరు, గాలితో కూడిన ప్రకృతిని ప్రసాదించారని, ప్రపంచ వ్యాప్తంగా ఈ ప్రకృతి వనరుల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ప్రతీ వ్యక్తి మూడు మొక్కలను నాటి, వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షుడు ఓంరామ్, చారిటీస్ వ్యవస్థాపకుడు శరగడం సూకరాజు తదితరులు పాల్గొన్నారు.

బాలింతలకు బేబీ కిట్స్ పంపిణీ

అనకాపల్లిటౌన్: జన్మించిన బిడ్డ ఆరోగ్యంగా ఎదగాలంటే వైద్యుల సూచనల మేరకు పౌష్టికాహారం అందించాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు పి.జె.నాయుడు అన్నారు. గవరపాలెం వర్తక సంఘం ప్రసూతి ఆస్పత్రిలో 25 మంది బాలింతలకు క్లబ్ ఆధ్వర్యంలో బేబీ కిట్స్, పాలు, రొట్టెలు, పండ్లు, బూస్ట్ డబ్బాలు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతీ నెల రెండు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి రాపేటి నారాయణరావు, ఆస్పత్రి అధ్యక్షుడు ఆళ్ల ప్రసాద్, కార్యదర్శి కోలపర్తి కన్నబాబు, వైద్యురాలు హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తం



సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ

పాయకరావుపేట : ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరిగి, ప్రజలు చాలా త్వరగా మోసపోతున్నారని పాయకరావుపేట సీఐ అప్పలరాజు అన్నారు. శ్రీ ప్రకాష్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రలోభాలకు గురిచేసే ఫోన్ కాల్స్, లోన్ యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సైబర్ నేరాలు జరిగే తీరును వివరించి, వాటి బారిన పడి మోసపోకుండా ఎలా వ్యవహరించాలో వివరించారు. సదస్సులో ఎస్ఐ ఎస్.రమేష్, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వీర్రాజు పాల్గొన్నారు.